


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఆంధ్రప్రదేశ్

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం 6, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-

## బాబు ష్యూరిటీ. మోసం గ్యారెంటీ...

- క్యాంప్ ఆఫీస్‌లో మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యాంశాలు....!
- సూపర్‌సిక్స్, మేనిఫెస్టోలో 143 హామీల గురించి అడిగితే సమాధానం రాదు. ఏది చెప్పినా అబద్ధం. ఏది చెప్పినా మోసం...

చంద్రబాబు ఇప్పటికి రెండుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారు. వాటిని గమనిస్తే, కనిపించేది ఏమిటంటే, చంద్రబాబుగారు అన్ని రకాలుగా ప్రజలను మోసం చేసిన తీరు స్పష్టంగా కనిపిస్తుంది.ఎన్నికల ముందు బాబు ష్యూరిటీ. భవిష్యత్ గ్యారెంటీ. ఎన్నికల తర్వాత అది బాబు ష్యూరిటీ. మోసం గ్యారెంటీ అని స్పష్టం అవుతుంది పరనింద. ఆత్మస్తుతి గవర్నర్ ప్రసంగంతో పాటు, బడ్జెట్‌లోనూ అదే ఎంతసేపూ జగన్‌పాలన మీదే విమర్శలు. కానీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల విషయం ఏమిటన్నది మాత్రం చెప్పరు....

వివరాలు 4లో..





## నితిన్ గడ్కరీతో సీఎం చంద్రబాబు భేటీ..

**అక్షర విజేత, హైదరాబాద్:**

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. రాష్ట్రంలోని రహదారుల విస్తరణ, కొత్తగా నిర్మించాల్సిన హైవేలు, అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు, గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు పలు అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, రావాల్సిన నిధులు వచ్చేలా చూస్తామని కేంద్ర మంత్రులు హామీ ఇచ్చారు. రాత్రి సీఎంవో అధికారి భారతేందు వర్మ కుటుంబ సభ్యుల వివాహ వేడుకకు హాజరయ్యారు. నూతన జంటను ఆశీర్వదించారు.



## జిల్లా అంతటా ప్రజలు ఉడికించిన చికెన్ మరియు గుడ్లు నిర్భయంగా తినవచ్చును

వివరాలు 2లో..



## సఫారీలకు షాకిచ్చిన కివీస్..

- సెమీస్‌లో న్యూజిలాండ్ ఘన విజయం !
- ఫైనల్స్‌లో భారత్ తో ఢీ

వివరాలు 2లో..



## జూలై 3 నుంచి అమర్నాథ్ యాత్ర !

**అక్షర విజేత, అమర్‌నాథ్**

అమర్‌నాథ్ పుణ్యక్షేత్ర బోర్డు.. అమర్నాథ్ యాత్ర తేదీలను ఖరారు చేసింది. జమ్మూ కాశ్మీర్‌లోని పవిత్ర అమర్‌నాథ్ గుహకు వార్షిక యాత్ర జూలై 3న ప్రారంభం కానుంది. 39 రోజుల పాటు కొనసాగనున్న ఈ యాత్ర ఆగస్టు 9న ముగుస్తుంది.అమర్‌నాథ్ పుణ్యక్షేత్ర బోర్డు ఛైర్మన్ జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా అధ్యక్షత వహించిన పుణ్యక్షేత్ర బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. తేదీలు నిర్ణయించడంతో తీర్థయాత్రకు సజావుగా ఏర్పాట్లు జరిగేలా చూసుకోవడంపై అధికారులు దృష్టి సారించారు.అమర్‌నాథ్యాత్రకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరలోనే ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.పవిత్ర మందిరం సందర్శనకు పెద్ద సంఖ్యలో భక్తులకు తరలి వస్తారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణం సులభంగా అయ్యేలా అధికారులు ఏర్పాట్లు చేస్తారు. అలాగే భక్తులకు భద్రత, వైద్య సదుపాయాలు కల్పిస్తారు.

## జిల్లాలోని పంచాయతీలు మార్చి నెలాఖరు నూరు శాతం పన్నులు వసూలు చేయాలి

- ప్లాస్టిక్ నిషేధంపై పూర్తిగా నిలుపుదల కు చర్యలు తీసుకోవాలి
- ఏప్రిల్ ఒకటో తేదీ నుండి రోడ్ల పక్కన ఎక్కడ చెత్త
- కనపడకూడదు పంచాయితీ కార్యదర్శులను
- ఆదేశించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...

వివరాలు 2లో..




## పెండ్లి కుమారునిగా నరసింహుడు

వివరాలు 2లో..





## వివేకానందారెడ్డి హత్య కేసులో ప్రధాన సాక్షి కన్నుమూత

**అక్షర విజేత, కడప**

మాజీ మంత్రి వివేకానందారెడ్డి హత్య కేసులో ప్రధాన సాక్షిగా ఉన్న రంగన్న మృతి చెందారు. కొన్ని రోజులుగా రంగన్న అనారోగ్యంతో బాధపడుతున్నారు. కడప రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# సఫారీలకు షాకిచ్చిన కివీస్..

**అక్షర విజేత, హైదరాబాద్:**

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో న్యూజిలాండ్ జట్టు ఫైనల్లోకి దూసుకెళ్లింది. ఈరోజు లాహోర్‌లో జరిగిన సెమీస్‌లో దక్షిణాఫ్రికా జట్టుకు షాకిచ్చిన కివీస్%ౌ%50 పరుగుల తేడాతో గెలిచి ఫైనల్స్‌లోకి ప్రవేశించింది. ఇక మార్చి 9న (ఆదివారం) జరగనున్న తుది పోరులో కివీస్ జట్టు టీమిండియాతో ఢీ కొననుంది.

కాగా, నేటి మ్యాచ్ లో కివీస్ నిర్దేశించిన 363 పరుగుల భారీ ఛేదనలో%ౌ% దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా (56), రాస్సీ వాన్ డెర్ డుసెన్ (69) అర్థ సెంచరీలతో విజృంభించారు. ఇక ఆఖర్లో మోత మోగించిన డేవిడ్ మిల్లర్ (100) సెంచరీ సాధించాడు. అయితే మిగిలిన వారు అంతగా రాణించకపోవడంతో వారి ప్రయత్నాలు ఫలించలేదు. న్యూజిలాండ్ బౌలర్లలో కెప్టెన్ మిచెల్ సాంట్నర్ మూడు వికెట్లు తీశాడు. మాట్ హెన్రీ, గ్లెన్ ఫిలిప్స్ రెండేసి వికెట్లు పడగొట్టగా.. మైకేల్ బ్రేస్‌వెల్, రచిన్ రవీంద్ర తలో వికెట్ తీశారు.

అంతకముందు బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవ్లలో 6 వికెట్ల నష్టానికి 362 పరుగులు సాధించి. ఛాంపియన్స్ ట్రోఫీ లోనే రికార్డు స్కోర్ నమోదు చేసింది. కివీస్ టాపార్డర్ బ్యాటర్లలో యువ ఆటగాడు రచిన్ రవీంద్ర %-% కేన్ విలియమ్సన్ సఫారీలపై శతకాలతో గర్జించారు. సెంచరీలతో చెలరేగిన రచిన్ రవీంద్ర (101 బంతుల్లో 13 ఫోర్లు, 1 సిక్స్ 108) %-% కేన్ విలియమ్సన్ (94 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్ 102) రెండో వికెట్ కు 154 బంతుల్లో 164 పరుగుల జోడించారు.

రచిన్ %-% విలియమ్సన్ ఔటైన




తరువాత ఆఖరి ఓవర్లలో క్రీజులోకి వచ్చిన డారిల్ మిచెల్ (37 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్ 49), గ్లెన్ ఫిలిప్స్ (27 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్ 49 నాటౌట్) ధానాధన్ బౌండరీలతో విరుచుకుపడి.. తృటిలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నారు.

దక్షిణాఫ్రికా బౌలర్లలో లుంగీ నిగిడి మూడు వికెట్లు తీయగా.. కగిసో రబడ రెండు, వియాన్ మల్డర్ ఒక్క వికెట్ దక్కించుకున్నారు.

# వివేకానందారెడ్డి హత్య కేసులో ప్రధాన సాక్షి కన్నుమూత

ఈ రోజు పరిస్థితి విషమించడంతో రంగన్న మృతి చెందారు. రంగన్న మృతిని వైద్యులు ధృవీకరించారు. అనంతరం ఆయన మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.వివేకానందారెడ్డి ఇంట్లో రంగన్న సుదీర్ఘకాలం పని చేశారు. వివేకా హత్య సమయంలో ఆయనే ప్రధాన సాక్షిగా ఉన్నారు. వివేకా కేసులో రంగన్నను అధికారులు పలుమార్లు విచారించారు.

# పెండ్లి కుమారునిగా నరసింహుడు



**అక్షర విజేత మంగళగిరి....!**

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో శ్రీ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా తొలిరోజైన బుధవారం శ్రీవారి పెండ్లి కుమారుని ఉత్సవంతో బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో తెల్లవారుజామున స్వామివారి తీర్థ బిందె తీసుకురావడం, వైఖానస ఆగమం యుక్తంగా విష్వక్షణ ఆరాధన, పుణ్యాహవాచనం, పంచామృత స్నపన, విశేష అలంకరణ, స్వామి వారు, అమ్మవార్లను పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తెలను చేయుట. తీర్థ గోష్టి పూజలు జరిగాయి. దేవస్థాన ప్రధాన అర్చకులు దివి అనంత పద్మనాభచార్యులు, మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు, అర్చక బృందం పూజలు నిర్వహించారు. రాత్రి స్వామివారి బ్రహ్మోత్సవం వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీ స్వామి వార్లను దర్శించుకున్నారు. దీంతో దేవాలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. పట్టణ పద్మశాలీయ బహూత్తమ సంఘం కైంకర్యపరులుగా వ్యవహరించారు. దేవస్థానం సహాయ కమిషనర్ అండ్ కార్యనిర్వాహణాధికారి అన్నపురెడ్డి రామకోటిరెడ్డి పర్యవేక్షించారు.

# జిల్లాలోని పంచాయతీలు మార్చి నెలాఖరు నాటికి నూరు శాతం పన్నులు వసూలు చేయాలి

- ప్లాస్టిక్ నిషేధంపై పూర్తిగా నిలుపుదల కు చర్యలు తీసుకోవాలి
- ఏప్రిల్ ఒకటో తేదీ నుండి రోడ్ల పక్కన ఎక్కడ చెత్త
- కనపడకూడదు పంచాయితీ కార్యదర్శులను
- ఆదేశించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...

**అక్షరవిజేత,భీమవరం:**

బుధవారం భీమవరం శ్రీ విష్ణు ఇంజనీరింగ్ కళాశాలలో డాక్టర్ బి వి రాజు ఆడిటోరియం జరిగిన జిల్లా పంచాయతీ కార్యదర్శుల సమీక్షా సమావేశమునకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పంచాయితీలోనూ మార్చి నెలాఖరు నాటికి నూరు శాతం పన్నులు వసూలు చేయాలని అన్నారు. పూర్తిగా ప్లాస్టిక్ నిషేదించచడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏప్రిల్ ఒకటి తేదీ నుండి రోడ్డు పక్కన ఎక్కడ చెత్త కుండి ఉండకూడదు, చెత్త కనిపించకూడదు అని గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలలో చైతన్యం తీసుకురావాలని అన్నారు. రోడ్ల పక్కన ఇబ్బడి ముబ్బడిగా చెత్తను పారవేసి మంటలు పెడుతున్నారని, ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరించాలని, తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి వర్మి కంపోస్ట్ చేయాలన్నారు. ఎస్ డబ్ల్యు పి సి షెడ్లు నూరు శాతం ఫంక్షనింగ్ లోకి తీసుకురావాలన్నారు. షెడ్లు ఆకస్మిక తనిఖీలు చేయటం జరుగుతుందని అన్నారు. శానిటేషన్ సంబంధించి ప్రభుత్వం ఐడిఆర్ఎస్ సర్వే నిర్వహిస్తుందని అన్నారు.

పంట కాలువలు మూసివేసే నాటికి గ్రామాలలో ఉన్న మంచినీటి చెరువులన్నీ పూర్తిస్థాయిలో నింపాలి అని సూచించారు. గ్రామాల్లో హెడ్ వాటర్ ట్యాంకులకు మెట్లును నిర్మించాలని ఆదేశించారు. నిధులు మంజూరు చేసినప్పటికీ పనుల్లో అలసత్వం వహించే వారిపై చర్యలు తప్పవని అన్నారు. 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను క్లీన్ చేయాలని అన్నారు. పన్ను పన్ను నేతరములు వసూలు చేసిన సొమ్మును ఎప్పటికప్పుడు పంచాయితీ ఎకౌంట్లో జమ చేయాలని చెప్పారు. గ్రామాల్లో పౌర సేవలు నిర్ణీతకాలం వ్యాధిలో ఖచ్చితముగా చేసి ఇవ్వాలని అన్నారు. నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లా లో ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ రకాల సర్వేలలో వెనుక




బడి ఉన్నామని ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పూర్తిచేయాలని సూచించారు. గ్రామ స్వరాజ్యం పట్టుకొమ్మలని మహాత్మా గాంధీ కలలు కన్నారని గ్రామ లు అభివృద్ధి కార్యదర్శుల చేతుల్లో ఉందని అన్నారు. గ్రామాలు అభివృద్ధిలో మీ పాత్ర చాలా ఉంటుందని కార్యదర్శులు ఉద్దేశించి అన్నారు. ఒక జిల్లా అభివృద్ధి చెంది ప్రగతి పథంలో ఉండాలంటే అందరూ బాధ్యతగా కష్టపడి పని చేయాలని అన్నారు. గ్రామాలలో సంక్షేమంపై పనులు జరిగేటట్లు చూడాలని అందుకు ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు సంబంధిత అధికారులతో మాట్లాడి పని కల్పించాలని అన్నారు. ఉపాధి హామీ పనులు 40 శాతం నిధులు గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు ఉపయోగించవచ్చని చెప్పారు. మన జిల్లాలో 24 వేలమంది పిల్లలు రికార్డు అయి ఉండి బడికి వెళ్లకుండా ఉన్నారని వీరిలో నాలుగువేల మందిని మాత్రమే గుర్తించడం జరిగిందని మిగతా వారిని గుర్తించి సంబంధిత అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు. అందరూ బాధ్యతగా పనిచేసి రాష్ట్రంలో మన జిల్లాను ప్రగతి పథంలోకి తీసుకుని వచ్చి మొదటి స్థానంలో నింపాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.అనంతరం జిల్లాలోని నూరు శాతం పన్నులు వసూలు చేసిన గ్రామాలు కోమటితిప్ప, మొగల్తూరు, పాలకోడేరు, కొత్త నవరసపురం, మైప, వేంద్ర అగ్రహారం,చింతపర్రు, జగన్నాధపురం, మినీమించిలిపాడు, తూర్పు పాలెం, పి పోలవరం, అప్పన్న చెరువు, వద్దిపర్రు, తోకలపూడి, దరిసిపరు, అప్పారావుపేట,కృష్ణయ్య పాలెం, గ్రామాల కార్యదర్శులకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా మెమోంటోళ్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో డిపిఓ బి. అరుణశ్రీ, డి ఎల్ పి ఓ లు భీమవరం బాలాజీ వెంకటరమణ, నరసాపురం

ఐ. జ్యోతిర్మయి, జిల్లాలోని అందరూ ఈవో పి ఆర్ డి లు, పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రివర్యులు, చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి



**అక్షర విజేత చిలకలూరిపేట**

విజయవాడ పట్టణం, కానూరులోని వి ఆర్ సిద్దార్థ ఇంజినీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్ నందు జరుగుచున్న పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడె ప్రసాద్ కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై, ఆ నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రివర్యులు, చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ..లి

# జిల్లా అంతటా ప్రజలు ఉడికించిన చికెన్ మరియు గుడ్లు నిర్భయంగా తినవచ్చును









**అక్షరవిజేత,తణుకు:**

బుధవారం తణుకు బైపాస్ రోడ్డులో నేక్ కళ్యాణ మండపం లో జిల్లా పశు సవర్ధక శాఖ, పశ్చిమగోదావరి జిల్లా పౌల్ట్రీ ఫెడరేషన్, నెక్, కోళ్ళ రైతుల సంక్షేమ సంఘం సంయుక్తంగా నిర్వహించిన చికెన్ %ఆ% ఎగ్ మేళా కార్యక్రమానికి జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ సంయుక్తంగా పాల్గొన్నారు. చికెన్, గ్రుడ్డులతో చేసిన ఆహార పదార్థాలను జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ స్వయంగా వడ్డించి, చికెన్ ఎగ్ మేళాను లాంఛనంగా ప్రారంభిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లా అంతటా ప్రజలు ఏ విధమైన అపోహలు లేకుండా ఉడికించిన గుడ్లు, ఉడకబెట్టిన కోడి మాంసము నిర్భయంగా తీసుకోవచ్చని తెలిపారు. చికెన్ మరియు గుడ్లు షాపులు, రెస్టారెంటు యజమానులు వ్యాపారాలు యధావిధిగా తమ వ్యాపారాలను కొనసాగించ వచ్చునని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో, అంగన్వాడి సెంటర్లలో విద్యార్థులకు, చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారంగా గుడ్లు అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ భయాందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. పక్షులు నుండి ఇతర జంతువులు నుండి మనుషులకు వైరస్ సోకే అవకాశం ఎట్టి పరిస్థితిలో లేదని జిల్లా కలెక్టరు స్పష్టం చేశారు. పౌల్ట్రీ రైతులు గత నాలుగు వారాలుగా ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళతామని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు.శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ గతనెలలో పౌల్ట్రీపారంలో కోళ్లకు వైరస్ సొకటం వలన ప్రజలలో ఆందోళన చెందారని, కోళ్ళ రైతులు చాలా నష్ట పోయారని అన్నారు. జిల్లాలో 300 మంది పౌల్ట్రీ రైతులు ఉన్నారని, 1 కోటి 60 లక్షలకు పైగా కోళ్ళు పెంపకం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఎప్పటికపుడు సహాయక చర్యలు, జిల్లా యంత్రాంగం ఎంతో కష్టపడి పనిచేసి కొన్నిరోజులకే యధాస్థితికి తీసుకురావడం అభినందనీయం అన్నారు. నేను ప్రతిరోజు ఒక గ్రుడ్డు తింటానని, అన్ని వయస్సుల వారు నిర్భయంగా చికెన్, గ్రుడ్డులు తినవచ్చునని అన్నారు. నష్టపోయిన కోళ్ళ ఫారం రైతులకు నష్టపరిహారం అందించుటకు, ఋణాలు రీ షెడ్యూల్ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.ఎన్డీయే ప్రభుత్వం అన్ని వర్గాలు వారికి మేలు చేసేవిధంగా అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. జిల్లాలో కోళ్ళ ఫారం రైతులు కన్నా రాష్ట్ర ప్రభుత్వం ముందుగా స్పందించటం ఇది రైతుల సంక్షేమ ప్రభుత్వం అని శాసనసభ్యులు అరిమిల్లి రాధాకృష్ణ అన్నారు.జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.ఏ.మురళీకృష్ణ మాట్లాడుతూ పశ్చిమగోదావరి గోదావరి జిల్లా తణుకు మండలం వేల్పూరు గ్రామములోని కృష్ణానందం కోళ్లపారం నుండి ఒక కిలోమీటరు పరిధిలో, పెదతాడేపల్లి గ్రామములోని రామలక్ష్మి కోళ్ల పారం నుండి ఒక కిలోమీటరు పరిధిలో మినహా జిల్లా అంతటా చికెన్, గుడ్లు తినవచ్చునని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఖతీభ్ కౌసర్ భానో,జిల్లా పశుసంవర్ధక శాఖ డా.కె.మురళీకృష్ణ, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్లు జావర్ హుస్సేన్, యల్.కె.సుధాకర్,వాకాని ప్రసాదు,తహాశీల్దారు డి.వి.వి.యస్.అశోక్ వర్మ, పురపాలక సంఘం కమీషనరు టి.రామ్ కుమార్, యంపిడివో ఆర్.లోహిత్ జయసాగర్,ఏపీ పౌల్ట్రీ ఫెడరేషన్ చైర్మన్ కె.వి.సుబ్బారావు, నెక్ చైర్మన్ మల్లిన శ్రీనివాసరావు, నెక్ అడ్వైజరు డా.బాలస్వామి, వివిధ శాఖల అధికారులు, రెస్టారెంట్లు, హెూటల్సు యజమానులు, పౌల్ట్రీస్ రైతులు,పెద్ద ఎత్తున చికెన్ మాంసాహార ప్రియులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే మేకపాటి పరామర్శ



**అక్షరవిజేత ఆత్మకూరు :**

సంగం మండలం చెన్నవరప్పాడు వైఎస్సార్సీపీ నాయకులు పేట మల్లికార్జున భార్య పేట మల్లిశ్వరి ఇటివల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి బుధవారం పరామర్శించారు.

ఈ సందర్భంగా మల్లీశ్వరి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆమె మృతికి గల కారణాలను మల్లికార్జునను అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఆయన వెంట వైఎస్సార్సీపీ నాయకులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మేకపాటి ఆశీర్వాదం



**అక్షరవిజేతఆత్మకూరు :**

ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఏఎస్ పేట మండలం పెద్దబ్బీపురం గ్రామంలో వైఎస్సార్సీపీ నాయకుల ఇంట శుభకార్యాలు జరగడంతో వారి కుటుంబసభ్యులను ఆశీర్వదించారు.వైఎస్సార్సీపీ నాయకులు సూరా బలరామిరెడ్డి కుమారుడు సూరా నారసింహారెడ్డి వివాహ నలుగు కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే మేకపాటి నూతన వరుడిని ఆశీర్వదించి కుటుంబసభ్యులకు శుభాభినందనలు తెలిపారు.అదే విధంగా వైఎస్సార్సీపీ నాయకులు అల్లంపాటి కొండారెడ్డి కుమారుడు మహేష్ రెడ్డికి ఇటివల వివాహం కావడంతో మహేష్ రెడ్డి మౌనిక దంపతులను ఆశీర్వదించారు. ఆయన వెంట వైఎస్సార్సీపీ నాయకులు ఉన్నారు.

## పెద్దకర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**అక్షరవిజేత ఆత్మకూరు :**

ఏఎస్ పేట మండలం హసనాపురం వైఎస్సార్సీపీ నాయకులు, రాజవోలు సొసైటి మాజీ చైర్మన్ కల్లూరు ప్రభాకర్ రెడ్డి ఇటివల మృతి చెందడంతో బుధవారం హసనాపురం గ్రామంలో పెద్దకర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలసి హాజరై కల్లూరు ప్రభాకర్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి కుటుంబసభ్యులతో మేకపాటి మాట్లాడి ధైర్యం చెప్పారు.

## అభివృద్ధికి ఓటేసిన పట్టభద్రులు

**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం):**

ఉభయగోదావరి, కృష్ణా గుంటూరు జిల్లాల పట్టబదులు తమ ఓటు ద్వారా అభ్యర్థులను భారీ మెజార్టీ గెలిపించి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు మద్దతు ఇవ్వడం హర్షణీయమని తాడేపల్లిగూడెం నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ వల వల బాబ్జి పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాధారణ ఎన్నికల్లో ఏ విధంగా కూటమి నాయకులు కార్యకర్తలు కృషి చేశారో అదేవిధంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా పనిచేయడం అభినందనీయమన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర అభివృద్ధి మరింత వేగవంతం అయ్యేందుకు బడ్జెట్లో భారీగా నిధులు కేటాయించారన్నారు. ఈ ఎన్నికలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు అన్నా రు. ఎమ్మెల్సీ ఎన్నికలలో అభ్యర్థుల విజయానికి కృషి చేసిన శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీలకు జనసేన బిజెపి టిడిపి కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



## బ్రేక్స్ ఇండియా రెవియా యూ టీటీఓ ఆయిల్ ప్రారంభం

**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) :**



ట్రాక్టర్ వెట్ బ్రేక్ సిస్టమ్స్ కోసం ప్రముఖ ఒరిజినల్ ఎక్విప్మెంట్ తయారీదారు (ఓఈయమ్) బ్రేక్స్ ఇండియా (టిఎస్ఎఫ్ గ్రూపులో భాగం) బుధవారం రెవియా యుటిటిఓ (యూనివర్సల్ ట్రాక్టర్ ట్రాన్స్మిషన్ ఆయిల్) ప్రారంభించడంతో ట్రాక్టర్ ఆయిల్ మార్కెట్లోకి ప్రవేశించింది. ఈ వ్యూహాత్మక చర్య పెరుగుతున్న ట్రాక్టర్ విభాగంలో కంపెనీ స్థానాన్ని మరింత పటిష్టం చేస్తుంది, దాని రెవియా బ్రాండ్ పోర్ట్ఫోలియోను విస్తరిస్తుంది.

రెవియా యూటీటీఓ అనేది ప్రసార వ్యవస్థలు, తడి బ్రేక్లు, హైడ్రాలిక్స్ మరియు ఆధునిక ట్రాక్టర్ల తుది డ్రైవ్లలో ఉపయోగం కోసం అధిక-పనితీరు గల సార్వత్రిక కందెన. మృదువైన, శబ్దం లేని బ్రేక్ కార్యకలాపాలను అందించడానికి రూపొందించబడిందని బ్రేక్స్ ఇండియా ప్రతినిధి సుజిత్ నాయక్

వెల్లడించారు. రెవియా యూటీటీఓ ఏపీఐ జీఎల్4 ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుందన్నారు. ఇది నాణ్యత మరియు విశ్వసనీయతను నిర్ధారిస్తుందన్నారు. అదనంగా, సూత్రీకరణ తీవ్రమైన పరిస్థితులలో తుప్పు రక్షణ మరియు స్థిరమైన పనితీరును అందిస్తుంది, ఇది బ్రేక్లు మరియు ప్రసార వ్యవస్థల దీర్ఘాయువుకు దోహదం చేస్తుందన్నారు

తడి బ్రేక్ సిస్టమ్స్ యొక్క ప్రముఖ ఓఈయమ్ తయారీదారుగా, బ్రేక్స్ ఇండియా ట్రాక్టర్ ఆయిల్ విభాగంలో తన స్థానాన్ని బలోపేతం చేయడానికి బాగా స్థానం పొందిందిరెవియా యూటీటీఓ ప్రవేశపెట్టడంతో, ట్రాక్టర్ పరిశ్రమ యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చగల అధిక-నాణ్యత, మన్నికైన ఉత్పత్తులను అందించే మా బ్రాండ్ వాగ్దానాన్ని మేము బలోపేతం చేస్తున్నామని అన్నారు.

## గృహాలకు మరమ్మతులు చేయించి పేద కుటుంబాలకు రక్షణ కల్పించాలి

**పేదలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న దశాబ్దాల క్రితం ప్రభుత్వ పథకాన్ని కింద నిర్మించుకున్న పక్కా గృహాల పరిస్థితి దారుణం**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ హైకోర్టు న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ**



**అక్షర విజేత మంగళగిరి....!**

దశాబ్ద కాలం క్రితం ప్రభుత్వ పథకం కింద నిర్మించుకున్న పక్కా గృహాల పరిస్థితి కంటిమీద కునుకు లేకుండా చేస్తుందని గృహాల మరమ్మతులు చేయించాలని ఆంధ్రప్రదేశ్ లీగల్ సెల్ కన్వీనర్, హైకోర్టు న్యాయవాది, చిలువూరు నాగరాజు బాధితులతో కలిసి,ఆంధ్రప్రదేశ్ మాదిగ కార్పొరేషన్ చైర్పర్సన్ ఉండవల్లి శ్రీదేవి సూచనల మేరకు ఎమ్మెల్సీ, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ చౌదరికి వినతి పత్రాన్ని అందజేశారు. బుధవారం ఎమ్మెల్సీ ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ చౌదరి ని కలిసిన దుగ్గిరాల మండలం చిలువూరు గ్రామస్తులు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ చౌదరి సమస్యను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు చిలువూరు నాగరాజు మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో మాదిగ సామాజిక వర్గంతో పాటు మిగిలిన సామాజిక వర్గ పేద ప్రజల ప్రభుత్వ పథకం కింద కొన్ని దశాబ్దాల క్రితం నిర్మించుకున్న శాశ్వత పక్కా గృహాలు శిధిల వ్యవస్థకు చేర్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సదరు గృహాలకు సంబంధించిన స్లాబు గోడలు మరమ్మతులు గురికావడం వల్ల ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయని ఆర్థికంగా సామాజికంగా బలహీనులైన పేద ప్రజలకు స్వయంగా గృహాలకు మరమ్మతులు చేసుకోలేక దినదిన ఘనంగా సదరు గృహాలలో బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారని ఆయన అన్నారు. గోడ విరిగి మీద పడి తమ కుటుంబానికి పిల్లలకు ఎక్కడ ప్రమాదం సంభవిస్తుందో అని భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దశాబ్దాల కిందట నిర్మించిన పక్కా శాశ్వత గృహాల మరమ్మతులను ప్రభుత్వమే ఉచితంగా చేయించి సదరు గృహాలను నివాస యోగ్యంగా మలచడం ద్వారా గృహాలలో నివసించే పేద ప్రజలకు రక్షణ కల్పించిన వారవుతారని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ చౌదరిని కలిసి సమస్యలను పరిష్కరించాలని పేదలకు కనీసం నివసించడానికి రక్షణాత్మకంగా గూడు ఏర్పాటు చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ మహిళలతో కలిసి వినత పత్రాన్ని అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ స్టేట్ లీడర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ నలుకుర్తి కోటేశ్వరరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కాసు కుర్తి నవీన్ మాదిగ, కుక్క మాల శేఖర్ మాదిగ, మాదిగ యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కోటనందూరు పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ ప్రోగ్రామ్





**అక్షర విజేత కోటనందూరు.**

కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం,కోటనందూరు మండలం,కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశానుసారం, పేద్దాపురం డీఎస్పీ శ్రీ శ్రీహరి రాజు , తుని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ జి. చెన్నకేశవరావు ఆదేశాలు తో ,అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కోటనందూరు పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ ప్రోగ్రాం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటనందూరు ఎస్ఐ శ్రీ టీ. రామకృష్ణ పాల్గొన్ని

స్థానిక పాఠశాల విద్యార్థులు హాజరై పోలీస్ స్టేషన్ విధులు, ఆధునిక పోలీసింగ్ విధానాలు, మహిళా భద్రత, నేరాల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.విద్యార్థులకు పోలీసు శాఖ విధులు గురించి వివరించి, నేర నివారణలో ప్రజాసహకారం ఎంత ముఖ్యమో తెలియజేశారు.

ఇలాంటి కార్యక్రమాల ద్వారా పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంపొందిస్తామని, భవిష్యత్తులో కూడా మరిన్ని అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, హెచ్ఎం, తదితరులు పాల్గొన్నారు.

– ఎస్ఐ, కోటనందూరు పోలీస్ స్టేషన్

# బాబు ష్యూరిటీ..మోసం గ్యారెంటీ...

**అక్షర విజేత తాడేపల్లి....!**

ప్రధాన హామీలు. సూపర్ సిక్స్‌లో చూస్తే యువతకు ఉద్యోగాలకు సంబంధించి ఇచ్చిన హామీ. నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి. 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చేవరకు అది ఇస్తామన్నారు.కానీ, గత ఏడాది బడ్జెట్‌లో ఆ ప్రస్తావన లేదు. అందుకోసం రూ.7200 కోట్లు కావాలి. 20 లక్షల యువతకు నెలకు రూ.3 వేల చొప్పున ఇవ్వడానికి ఆ మొత్తం కావాలి. కానీ, ఈ ఏడాది బడ్జెట్‌లో కూడా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.కానీ, గవర్నర్ ప్రసంగం కాపీ తెలుగులో చూస్తే, ఈ 9 నెలల్లో 4 లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు చూపారు. ప్రింట్ చేసి మరీ, గవర్నర్ ప్రసంగంలో చూపారు. చెప్పారు.

(అంటూ.. గవర్నర్ ప్రసంగం కాపీ చూపారు. అందులో ఏం రాశారనేది చదివి వినిపించారు.)ఇది గవర్నర్ ప్రసంగంలో పెట్టిన మ్యాటర్. అంతటితో వారి మోసం ఆగిపోలేదు.ఉద్యోగాలపైనా పచ్చి అబద్ధాలు బడ్జెట్ సందర్భంగా 2014%-%25 రెండవ సామాజిక ఆర్థి సర్వేలో కూడా ఏం చెప్పారంటే ఎంఎస్‌ఎంఈ సెక్టార్‌లో 2024%-%25కి సంబంధించి 27,07,752 ఉద్యోగాలు కల్పించినట్లు ప్రకటించారు ఎంత దారుణ మోసం. నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇవ్వకుండా, ఏకంగా అన్ని లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పడం పచ్చి మోసం ప్రతి నిరుద్యోగికి ఇప్పటి వరకు గత ఏడాది రూ.36 వేలు ఇవ్వకుండా మోసం చేశాడు. ఈ ఏడాది కూడా ఇవ్వడం లేదు. అంటే ప్రతి పిల్లాడికి ఇప్పటికే రూ.72 వేలు బకాయి. అంత మోసం. దగా. వంచన.ఇటు ఉద్యోగాలు లేవు. నిరుద్యోగ భృతిలేదు. మరోవైపు ఉన్న ఉద్యోగాలు తీసేస్తున్నారు.

**వైయస్సార్‌సీపీ ప్రభుత్వం. ఉద్యోగాలు...**

2019 జూన్‌లో ప్రమాణ స్వీకారం చేస్తే, అక్టోబరు 2 నాటికి గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.36 లక్షల ఉద్యోగాలు, మరో 2.66 లక్షల వాలంటీర్లు, ఆప్కాస్ ద్వారా మరో 96 వేల ఉద్యోగాలు ఇచ్చాం.ఆర్టీసీలో 58 వేల మంది ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేశాం.5 ఏళ్లలో మా ప్రభుత్వ హయాంలో ఇచ్చిన మొత్తం ప్రభుత్వ ఉద్యోగాలు అన్నీ చూస్తే.. 6,31,310లార్జ్ అండ్ మెగా సెక్టార్‌లో కల్పించిన ఉద్యోగాలు చూస్తే.. 1.02 లక్షల ఉద్యోగాలు, ఎంఎస్‌ఎంఈ సెక్టార్‌లో 32,79,970 ఉద్యోగావకాశాలు కల్పించాం.అలా ఆ 5 ఏళ్లలో మేము ఇచ్చిన, కల్పించిన మొత్తం ఉద్యోగాలు చూస్తే.. 40 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం.అదీ మా చిత్తశుద్ధి. కానీ ఈ ప్రభుత్వం ఇది సామాజిక ఆర్థిక సర్వేలోనే ఉంది. అప్పటి సర్వేలో ఈ వివరాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. ఉద్యోగాల కల్పనలో ఏ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని చెప్పడానికి ఇది నిదర్శనం.వీరు (ఈ ప్రభుత్వం) ఉద్యోగాలు ఇవ్వడం, ఉద్యోగావకాశాలు,కల్పించకపోగా,పారిశ్రామికవేత్తలను బెదిరించి పంపేస్తున్నారు కడపలో జిందాల్ స్టీల్ కంపెనీని వెళ్లగొట్టారు. అరబిందోను కూడా పంపిస్తున్నారు.ఈ రెండు బడ్జెట్లలో కలిపి ప్రతి నిరుద్యోగికి రూ.72 వేలు బాకీ.

**ఎన్నికల వేళ చంద్రబాబు ఇచ్చిన మరో హామీ...**

**ఆడబిడ్డ నిధి. శూన్యం...**

18 నుంచి 60 ఏళ్ల వరకు ఉన్న ప్రతి మహిళకు నెలకు రూ.1500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు ఆడబిడ్డ నిధి కింద ఇస్తామన్నారు మొన్న 2.07 మంది మహిళా ఓటర్లలో 60 ఏళ్లు నిండిన వారిని తీసేస్తే.. 1.80 కోట్ల మంది మిగులుతారు. వారికి ఏటా రూ.18 వేల చొప్పున ఇవ్వడానికి రూ.32,400 కోట్లు కావాలి. కానీ, ఈ బడ్జెట్‌లో మీరు కేటాయించింది సున్నా. అంటే రెండేళ్లకు కలిపి చంద్రబాబు ప్రతి మహిళకు రూ.36 వేల బాకీ.ఉచిత బస్సు. లేదు మహిళలకు ఉచిత బస్సు. ఏడాదికి మహా అయితే రూ.3500 కోట్లు అవుతుంది. గత ఏడాది అమలు లేదు. ఈ ఏడాది బడ్జెట్‌లో కూడా ప్రస్తావించలేదు.మా రాయలసీమ మహిళలు విశాఖ చూడాలని ఎదురు చూస్తున్నారు. ఆంధ్ర నుంచి అందరూ విజయవాడ, అమరావతి చూడాలనుకుంటున్నారు కానీ, ఇలాంటి చిన్న హామీ కూడా నెరవేర్చకుండా చంద్రబాబుగారు తన నైజం చూపుతున్నారు. ఈ రెండేళ్లలో మహిళలకు ఉచిత బస్సు అమలు చేయకుండా రూ.7 వేలు బకాయి పడ్డారు.

**తల్లికి వందనం. పచ్చి మోసం...**

స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15 వేల చొప్పున, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే, అంత మందికి ఇస్తామంటూ తల్లికి వందనం అని ప్రకటించారు. గొప్పగా ప్రచారం చేశారు.తొలి బడ్జెట్‌లో కేటాయించింది రూ.5,386 కోట్లు. కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. నిజానికి అందుకు రూ.13 వేల కోట్లు కావాలి. కానీ, ఆయనకు చిత్తశుద్ధి లేదు. అరకొర కేటాయించినా, ఒక్క రూపాయి ఇవ్వలేదు.ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.9,407 కోట్లు కేటాయిస్తున్నట్లు చూపారు. కానీ, బడ్జెట్ డిమాండ్స్‌లో ఆ మొత్తాన్ని రూ.8,278 కోట్లుగా చూపారు.యూడీఐఎస్‌ఈ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్)లో జిల్లాల్లో ఎన్ని స్కూళ్లు ఉన్నాయి. ఎంత మంది పిల్లలు అనేది జిల్లాల కలెక్టర్లు వివరాలు పెడతారు. యూడీఐఎస్‌ఈ రిపోర్టు ప్రకారం చూస్తే, 87,41,885 మంది పిల్లలు చదువుతున్నారు. వారికి రూ.15వేల చొప్పున ఇవ్వడానికి రూ.13,112 కోట్లు కావాలి. కానీ కేటాయించింది తొలి ఏడాది రూ.5386 కోట్లు రెండో ఏడాది కేటాయింపులో ఒకటి, బడ్జెట్ డిమాండ్స్‌లో మరో విధంగా ఉంది.ఈ ఒక్క పథకం ద్వారా ప్రతి పిల్లాడికి రూ.15 వేల చొప్పున బాకీ. ఈ ఏడాది కూడా లెక్క వేసుకుంటే రూ.30 వేల బాకీ అన్నమాట. అంటే చిన్న పిల్లలను కూడా వదలకుండా బకాయి పెట్టడం హేయం. ఇది అస్సలు బాలేదు అన్నదాత సుఖీభవ. కానే కాదు ఎన్నికల వేళ రైతులకు పీఎం కిసాన్ కాకుండా, అన్నదాతా సుఖీభవ కింద రూ.20 వేలు ఇస్తానన్నాడు. అదే మేము పీఎం కిసాన్‌తో కలిపి ఇచ్చామని విమర్శించాడు.53,58,266 మంది రైతులు ఉన్నారు. వారికి రైతు భరోసా అందింది. వారందరికి రూ.10,717 కోట్లు కావాలి. తొలి ఏడాది రూ.1000 కోట్లు కేటాయించినా, రూపాయి ఇవ్వలేదు.ఈ బడ్జెట్‌లో రూ.6300 కోట్లు కేటాయించారు. రెండేళ్లలో కలిపి రైతులకు రూ.40 వేల చొప్పున బకాయి పడ్డాడు.చంద్రబాబు మోసాలు కొత్త కాదు. 2014 ఎన్నికల ముందు రైతు రుణాలు రూ.87,612 కోట్లు మాఫీ చేస్తానని చెప్పి, కేవలం రూ.15 వేల కోట్లు మాత్రమే ఇచ్చాడు. ఇప్పుడు మరోసారి రైతులను దారుణందా మోసం చేస్తున్నాడు.

దీపం పథకం. సిలిండర్ లేదు...

ఈ పథకానికి దీనికి రూ.4 వేల కోట్లు కావాలి. రాష్ట్రంలో 1.59 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఇది కేంద్ర పెట్రోలియమ్ శాఖ వద్ద ఉన్న పూర్తి వివరాలు. ఆ కుటుంబాలకు ఏటా 3 సిలెండర్లు ఫ్రీగా ఇస్తామన్నాడు.

అందుకు ఏటా రూ.4 వేల కోట్లు కావాలి. కానీ, తొలి ఏడాది ఒక సిలిండ్ మాత్రమే కొందరికి ఇచ్చాడు. అందుకు కేటాయించిన మొత్తం రూ.2601 కోట్లు మాత్రమే. 50 ఏళ్లకే పెన్షన్. అవసరమా?50 ఏళ్లకే పెన్షన్ అన్నాడు. అంటే మరో 20 లక్షల కుటుంబాలు యాడ్ అవుతాయి. వారికి రూ.4 వేల చొప్పున లెక్క వేస్తే రూ.9,600 కోట్లు కేటాయించాలి.తొలి ఏడాది ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఈ ఏడాది కూడా ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. అంటే, ప్రతి మహిళకు ఇప్పటికే రూ.96 వేలు బకాయి. ఈ పథకం ద్వారా చంద్రబాబు మహిళలకు చేసిన మోసం.

**సూపర్ సిక్స్ ఖర్చు. కేటాయింపు....**

మొత్తంగా సూపర్‌సిక్స్‌కు ఎంత అవుతుందని లెక్క వేస్తే.. రూ.79,867 కోట్లు కావాలి.ఈ బడ్జెట్‌లో అందు కోసం కేటాయించి రూ.17,179 కోట్లు మాత్రమే. ఇందులో ఎంత విడుదల చేస్తారో, ఎంత మందికి కత్తిరిస్తారో చూడాలి.గత ఏడాది రూ.7282 కోట్లు కేటాయించినా, ఒక్క రూపాయి రైతులకు కానీ, తల్లులకు కానీ ఇవ్వలేదు. ఒకే ఒక్క సిలిండర్ కొందరికే ఇచ్చారు.సీఎంగా కొనసాగించడం ధర్మమేనా?:మొన్న చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో ఏమన్నాడు. వైయస్సార్‌సీపీ వారికి ఏ పథకాలు ఇవ్వొద్దు అన్నాడు. అసలు ఇవ్వడానికి, ఇవ్వకపోవడానికి ఇది బాబు గారి సొమ్మా? ఇది ప్రజల సొమ్ము. ఆయన కేవలం కస్టోడియన్ మాత్రమే.ప్రభుత్వం ప్రజల సొమ్ముతో,




ప్రజల కోసం నడుస్తుంది. ఇదే పెద్ద మనిషి ప్రమాణ స్వీకారం చేసినప్పుడు ఏమన్నాడు? పక్షపాతానికి, రాగ ద్వేషాలకు అతీతంగా పరిపాలన చేస్తానని.కానీ, ఇప్పుడు ఇంత దారుణంగా మాట్లాడుతున్నాడు. అది కూడా బహిరంగంగా. బాహాటంగా ప్రసంగం చేశాడు.మరి ఆ మాటలు ఏ జడ్జి అయినా, గవర్నర్ అయినా వింటే, ఆ మనిషిని ఒక్క నిమిషం అయినా, సీఎంగా కొనసాగించడం ధర్మమేనా?ఏంమాట్లాడుతున్నాడు? అలాంటి వ్యక్తులు పరిపాలన చేయడం ఏ రాష్ట్రానికి అయినా శ్రేయస్కరమా? పెన్షన్లు తగ్గుదల మా హయాంలో ఇచ్చిన పెన్షన్లు 66,34,372. అవి మేము దిగిపోయే నాటికి ఇచ్చిన పెన్షన్లు.అదే ఈరోజు చంద్రబాబు పాలనలో 62,10,969కి పడిపోయాయి.కొత్తగా ఒక పెన్షన్ ఇవ్వకపోగా, ఉన్నవే తగ్గిస్తూ పోతున్నారు. ఇప్పటికే దాదాపు 4 లక్షల పెన్షన్లు తగ్గించారు.ఈ ఏడాది బడ్జెట్ చూస్తే.. పెన్షన్ల కోసం మామూలుగా రూ.32 వేల కోట్లు కావాలి. కానీ ఈ బడ్జెట్‌లో కేటాయించింది కేవలం రూ.27 వేల కోట్లు.అంటే పెన్షన్ వ్యయం రూ.5 వేల కోట్లు తగ్గింది. పెరగాల్సింది పోయి బడ్జెట్ తగ్గింది.ఇంకా 143 హామీల్లో మచ్చుకు కొన్ని చంద్రబాబుగారు ఇచ్చిన మిగిలిన 143 హామీలు చూస్తే.. వాటి పరిస్థితి చూస్తే.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్.వాలంటీర్లకు రూ.5 వేలకు బదుల రూ.10 వేలు.పెళ్లి కానుక లక్ష. పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గింపు.డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు రూ.10 లక్షలు. అది దేవుడెరుగు. వారికి సున్నా వడ్డీ కూడా ఎగ్గొట్టారు.ఆటో డ్రైవర్లు, ట్యాక్సీ డ్రైవర్లకు, హెవీ లైసెన్స్ ఉన్న డ్రైవర్లకు ఏటా రూ.15 వేలు.ముస్లింలకు మైనారిటీ కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు. ఒక్కరికి కూడా ఇవ్వలేదు.ఇంకా ఇలా ఎన్నో.. ఇంకా చాలా ఉన్నాయి. ఏవీ నెరవేర్చలేదు.ఇవన్నీ కాక, పెద్దమనిషి చంద్రబాబుగారు ఇంకా ఏమన్నారో చూద్దాం.. అంటూ ఆ వీడియో చూపారు ఈరోజు నేను ఒకటే హామీ ఇస్తున్నా. జగన్‌మోహన్‌రెడ్డి పెట్టిన సంక్షేమ పథకాలు ఆపబోము. ఇంకా ఎక్కువే. మెరుగైనవి ఇచ్చి ముందుకు తీసుకుపోతాం హామీలు ఇచ్చాం. కానీ బడ్జెట్ చూస్తే భయం వేస్తోంద (అసెంబ్లీలో అన్న మాటలు). ఒకసారి భయం అంటాడు. ఇంకోసారి ఆదాయం వచ్చే మార్గం చెవిలో చెప్పమంటాడు. అలా ప్రతి ఒక్కరిని మోసం చేశాడు.ఈరోజు ప్రతి ఇంట్లో చర్చ ఏమిటంటే.. జగన్ పలావ్ పెట్టాడు. చంద్రబాబు బిర్యానీ అన్నాడు. కానీ, అది పోయింది. ఇది పోయింది.

**వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో..**

దేశంలో కూడా గతంలో ఎన్నడూ లేని విధంగా, క్రమం తప్పకుండా పూర్తి పారదర్శకంగా పథకాలు అమలు చేశాం. డీబీటీ ద్వారా రూ.2.73 లక్షల కోట్లు ఇచ్చాం.4 సీ పోర్టులు. అందులో మూడు పోర్టులు ప్రభుత్వమే స్వయంగా మొదలు పెట్టింది.17 మెడికల్ కాలేజీలు. వాటిలో 5 పూర్తి చేశాం.10 ఫిషింగ్ హార్బర్లు. 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల పనులు మొదలుపెట్టాం. దేశంలో ఎవరూ ఆ పని చేయలేదు.బిడ్డ పుట్టిన దగ్గర నుంచి ముసలి వారు అయ్యే వరకు చేయి పట్టుకుని నడిపించాం.డెలివరీతోనే ఆరోగ్య ఆసరా మొదలు.. అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, ఆసరా, సున్నా వడ్డీ, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, చేయూత. ఇంకా పెళ్లి సందర్భంగా వైయస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా.పెన్షన్‌ను రూ.3 వేలకు పెంచి, వృద్ధులకు అండగా ఉన్నాం.పేదరికం నుంచి శాశ్వతంగా బయట పడేలా మంచి చదువులు అందుబాటులోకి. పలు సంస్కరణలు అమలు. తొలిసారిగా ప్రభుత్వ స్కూళ్లను నాడు%-%నేడుతో పూర్తిగా మార్చేశాం.తొలిసారిగా గవర్నమెంటు బడుల్లో ఇంగ్లిష్ మీడియమ్, 3వ తరగతి నుంచే టోఫెల్ శిక్షణ, సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్, 6వ తరగతి నుంచి ప్రతి క్లాస్‌రూమ్ డిజిటైజ్ చేశాం. 8వ తరగతి పిల్లలకు ట్యాబ్‌లు ఇచ్చాం.

పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో విద్యా దీవెన. హాస్టల్ ఖర్చుల కోసం వసతి దీవెన.ప్రఖ్యాత యూనివర్సిటీలతో అనుసంధానం. ఎడెక్స్ ద్వారా మన కరికులమ్ అనుసంధానం.అన్నీ భ్రష్టు పట్టించారు ఈరోజు విద్యా వ్యవస్థను నాశనం చేశారు.చివరకు విద్యా దీవెనను కూడా భ్రష్టు పట్టించారు. దీని కోసం ఏటా రూ.2800 కోట్లు కావాలి.వసతి దీవెన కింద మేము ప్రతి ఏప్రిల్‌లో రూ.1100 కోట్లు ఇచ్చాం. అంటే మొత్తం రూ.3,900 కోట్లు కావాలి.కానీ, చంద్రబాబు గత ఏడాది ఇచ్చింది కేవలం రూ.700 కోట్లు. అంటే రూ.3200 కోట్లు బాకీ.ఈ ఏడాది కూడా చూస్తే మరో రూ.3,900 కోట్లు కావాలి. రెండూ కలిపి రూ.7,100 కోట్లు కావాలి. కానీ ఈ బడ్జెట్‌లో కేటాయించింది రూ.2700 కోట్లు.ఫీజు పోరు పిల్లల తరపున పోరాడుతూ, మార్చి 12న అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వబోతున్నాం.విద్యాదీవెన, వసతి దీవెన నిధులు విడుదల చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తూ, ఈ కార్యక్రమం.వైద్య రంగం నిర్వీర్యం వైద్య రంగాన్ని కూడా నిర్వీర్యం చేశారు. గ్రామాల్లో నాడు విలేజ్ క్లినిక్స్. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్. 108, 104 సర్వీసులు. 3300 ప్రొసీజర్లు ఆరోగ్యశ్రీలో. రూ.25 లక్షల వరకు ఫ్రీ ట్రీట్‌మెంట్. ఆరోగ్య ఆసరా.ఆరోగ్యశ్రీలో చికిత్స వ్యయాన్ని రూ.2.5 లక్షలకు తగ్గించారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీరో వెకెన్సీ కింద ఉద్యోగాల భర్తీ. దేశ వ్యాప్తంగా నిపుణులైన వైద్యుల కొరత 67 శాతం ఉంటే, ఇక్కడ అది కేవలం 4 శాతమే.వ్యవసాయం. ధ్వంసం వ్యవసాయ రంగాన్ని కూడా నాశనం చేశారు. రైతు భరోసా కేంద్రాలు నిర్వీర్యం చేశారు. రైతులకు సున్నా వడ్డీ ధ్వంసం. ఉచిత పంటల బీమా ధ్వంసం. ఈక్రాప్ వ్యవస్థ నిర్వీర్యం.ఆర్బీకేల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల,సరఫరా.ధ్వంసం.అమూల్ ద్వారా సహకార డెయిరీ రంగంలో రైతులకు మేలు. హెరిటేజ్ లాభాల కోసం అమూల్‌ను తప్పిస్తున్నారు.మిర్చి రైతులకు గిట్టుబాటు ధర లేదు. పంట అమ్ముకోలేక పోతున్నారు. 40 రోజుల నుంచి ఇదే పరిస్థితి. ఒక్క రైతు నుంచి ఒక్క కేజీ కూడా కొనుగోలు చేయలేదు.ఆ పని చేయకపోగా, అసెంబ్లీలో ఏమన్నాడు? మిర్చి కొనుగోలులో ప్రభుత్వం జోక్యం లేదంటే, వ్యవసాయ శాఖ మంత్రి ఏమన్నాడు? మిర్చి రైతుల నుంచి కొనుగోలు చేసి, సమస్య పరిష్కరించామని ప్రకటించాడు. ఎవరు కరెక్ట్? ధరల స్థిరీకరణ నిధి కింద రూ.300 కోట్లు మాత్రమే. అదే మా ప్రభుత్వం రూ.3 వేల కోట్లు కేటాయించింది.సీఎం%-%యాప్ ద్వారా ఎప్పటికప్పుడు ధరల ప్రకటన. ఆ ధరకు పంటల కొనుగోలు. రూ.7800 కోట్లతో పంటలు కొనుగోలు చేశాం. ధాన్యం కొనుగోలుకు ఏకంగా రూ.65 వేల కోట్లు ఖర్చు చేశాం.ఇవాళ ధాన్యంకు గిట్టుబాటు ధర లేదు. కనీసం రూ.300కు తక్కువకు అమ్ముకుంటున్నారు. అన్ని పంటలకు గిట్టుబాటు ధర లేదు. అయినా చంద్రబాబుగారు నిమ్మకు నీరెత్తినట్లు ఉండి, దేన్నీ పట్టించుకోవడం,లేదు.కులవృత్తులను మేము ప్రోత్సహించాం. తోడు, చేదోడు అమలు చేశాం.లా నేస్తం, నేతన్న నేస్తం అమలు చేయడం లేదు. గత ఏడాది మత్స్యకార భరోసా కూడా ఎగ్గొట్టారు.

ఉద్యోగులకు వంచన....

చివరకు ఉద్యోగులను కూడా చంద్రబాబు మోసం చేశారు అధికారంలోకి రాగానే సీపీఎస్, జీపీఎస్ సమీక్ష అన్నారు. కానీ అడుగు ముందుకు పడలేదు. ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ అన్నాడు. మేం నియమించిన పీఆర్సీని తొలగించాడు. కొత్త పీఆర్సీ వేయలేదు. ఐఆర్ ప్రకటించలేదు. గత ఏడాది లేదు. ఇప్పుడూ లేదు.మూడు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ ప్రస్తావన కూడా లేదు.ప్రతి నెలా 1న జీతాలు అన్నారు. కేవలం ఒక నెల మాత్రమే ఇచ్చారు. ప్రతి నెలా ఎదురుచూపే.జీపీఎఫ్, ఈహెచ్‌ఎస్ వేల కోట్లు బకాయి పెట్టారు.కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో 3 వేల మందిని మేము రెగ్యులరైజ్ చేశాం. మిగిలిన 7 వేల మందిని ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.ఆ వ్యయం తగ్గడం విచిత్రం ఉద్యోగులకు సంబంధించి రెండు ఆసక్తికర మాటలు.ఏటా ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు, ఒక ఇంక్రిమెంట్ కింద జీతం కనీసం 9శాతం నుంచి 10 శాతం పెరుగుతుంది.కానీ, విచిత్రంగా చంద్రబాబు హయాంలో ఉద్యోగుల జీతాల వ్యయం తగ్గింది.కొత్త వీసీలను నియమిస్తోంది, ఉన్న ఉద్యోగులను తగ్గించడం కోసమే రిటైర్ అయిన వారికి ఇచ్చే ఎమౌంట్ కూడా ఏటా పెరుగుతుంది. కానీ చంద్రబాబు హయాంలో అది తగ్గుతోంది.అంటే ఉద్యోగులకు సంబంధించి ఐఆర్, పీఆర్సీ, డీఏ ఏదీ ఇచ్చేది లేదని చెబుతున్నారు. వచ్చే ఏడాది కూడా అదే పరిస్థితి అని చెబుతున్నారు. అందుకే కేటాయింపులు తగ్గాయి.ఇక్కడ మరో ఆశ్చర్యకరమైన విషయం.ఇటీవల ఆర్థిక మంత్రి ఏం చెప్పారంటే.. రాష్ట్ర సొంత ఆదాయం (ఎస్‌ఓఆర్)లో ఉద్యోగుల జీతాల వ్యయం చాలా పెరగడం వల్ల, ఇతర కార్యక్రమాలకు కేటాయించలేక పోతున్నామని రూ.89 వేల కోట్లు అని, వారే బడ్జెట్‌లో చెప్పారు. అది రాష్ట్ర సొంత ఆదాయంలో 87 శాతం. మేము అధికారంలోకి వచ్చినప్పుడు కూడా అదే శాతం. మా హయాంలో కోవిడ్ వచ్చింది రెండేళ్లు. మరి, మీరెందుకు సాకులు చెబుతున్నారు? ఎందుకు మోసం చేస్తున్నారు?ప్రభుత్వంలో అది రొటీన్. అయినా గత మా ప్రభుత్వం పెట్టిపోయిన బకాయిలు తీర్చామని రూ.23 వేల కోట్లు తీర్చామని గొప్పగా చెబుతున్నారు.ఏ ప్రభుత్వంలో అయినా అది సహజం. మేము కూడా మా హయాంలో చంద్రబాబుగారు వదిలేసిన బకాయిలు వివిధ శాఖల్లో రూ.43,180 కోట్లు ఉన్నాయి. అవి కాక డిస్కమ్‌లు ఇవ్వాల్సిన బకాయిలు మరో రూ.21 వేల కోట్లు. అన్నీ కలిపి చంద్రబాబు ఎగ్గొట్టిపోయిన బకాయిలు మొత్తం రూ.63,724 కోట్లు.హామీలు ఎగ్గొట్టే కుట్ర హామీలన్నీ ఎగ్గొట్టడానికి ఇప్పుడు చంద్రబాబు మళ్లీ అబద్ధాలు చెబుతూ, ప్రచారం చేస్తున్నాడు.చంద్రబాబు ప్రతి అడుగులో చంద్రబాబు అబద్ధాలు, మోసాలు.అప్పులపై ఇప్పటికీ అసత్య ప్రచారం. ఇప్పుడు కూడా రూ.10 లక్షల కోట్లు అని నిందలు.ప్రజలకు క్షమాపణ చెప్పొచ్చు కదా?2023%-%24 కాగ్ నివేదిక ప్రకారం రాష్ట్ర అప్పు రూ.4,86,151 కోట్లు కాగా, గవర్నమెంట్ గ్యారెంటీ రుణాలు మరో రూ.1.51 లక్షల కోట్లు. రెండూ కలిపి మొత్తం అప్పు రూ.6.46 లక్షల కోట్లు.2019లో చంద్రబాబు దిగిపోయే నాటికి మాకు వదిలిపెట్టి పోయిన అప్పు రూ.3.13 లక్షల కోట్లు. మేము దిగిపోయే నాటికి ఆ అప్పు రూ.6.46 లక్షల కోట్లకు చేరింది. ఇది వాస్తవం.అయినా మళ్లీ రూ.10 లక్షల కోట్లు అప్పు అని ఒక అబద్ధాన్ని దుష్ప్రచారం చేయడం ఎంత దుర్మార్గం?చంద్రబాబుకు ఎల్లో మీడియా వంత. పచ్చి అబద్ధాల ప్రచారం.కేవలం సూపర్ సిక్స్ ఎగ్గొట్టడం కోసం, ఇలా చేయాలా?అలా ఎందుకు అబద్ధాలు చెప్పాలి? ఎందుకంత మోసం చేయాలి? అందుకు బదులుగా ప్రజలకు క్షమాపణ చెప్పొచ్చు.అప్పులు చూపకుండా బడ్జెట్ ఈ ఏడాది బడ్జెట్ ఎట్ ఎ గ్లాన్స్ క్లియర్‌గా లేదు. రాష్ట్ర అప్పుల వివరాలు అస్సలు ప్రకటించలేదు. అలా ప్రకటిస్తే.. మళ్లీ అబద్ధాలు చెప్పడం కష్టం కాబట్టి, బడ్జెట్ ఎట్ ఎ గ్లాన్స్‌లో అప్పుల వివరాలు చెప్పలేదు. ప్రకటించలేదు.దీంతో మేము బడ్జెట్ డాక్యుమెంట్ లోతులోకి పోవాల్సి వచ్చింది.ప్రజలకు అన్నీ అర్ధమయ్యేలా బడ్జెట్ పెట్టాల్సింది పోయి, దాచి పెట్టి దుర్బుద్ధితో బడ్జెట్ పెట్టడం అత్యంత దారుణం. అంత దారుణమైన వ్యక్తి చంద్రబాబు.ఇదీ వాస్తవం. ఇబ్బడిముబ్బిడిగా అప్పు గత మా ప్రభుత్వంలో కన్నా, ఇప్పుడు ఇబ్బడిముబ్బిడిగా చంద్రబాబు అప్పులు చేస్తున్నారు.మా హయాంలో 2023%-%24లో మేము రూ.62,207 కోట్లు చేస్తే, చంద్రబాబు 2024%-%25లో చేసిన అప్పు రూ,73,362 కోట్లు. నిజానికి అది ఇంకా ఎక్కువే ఉంది.ఇంకా అమరావతి కోసం చేసిన, చేస్తున్న అప్పులు వేరుగా ఉన్నాయి.ఇబ్బడిముబ్బిడిగా అప్పులు చేస్తున్నాడు.మాట్లాడితే, అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ మోడల్ అంటాడు. కానీ, బడ్జెట్‌లోని డిమాండ్, గ్రాంట్స్ చూస్తే.. రూ.6 వేల కోట్లు అమరావతి నిర్మాణం కోసమని చూపారు.మరి అలాంటప్పుడు అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ మోడల్ అని ఎందుకు చెప్పాలి రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయం (ఎస్‌ఓఆర్):2023%-%24తో 2024%-%25ను పోలిస్తే రాష్ట్ర సొంత ఆదాయం ఏకంగా 9.5 శాతం పెరిగిందని చంద్రబాబు చెబుతున్నారు.ఎస్‌ఓఆర్ 2023%-%24లో రూ.93,084 కోట్ల నుంచి రూ.1,01,985 కోట్లకు పెరిగిందని చంద్రబాబు చెబుతున్నారు. కానీ, కాగ్ నివేదిక చూస్తే.. ఎస్‌ఓఆర్ తగ్గింది. 2025%-%26లో 37 శాతం పెరుగుదలతో రూ.1,27 లక్షల కోట్లకు ఎస్‌ఓఆర్ చేరుతాయంటున్నారు.ఇది మరో పచ్చి అబద్ధం. నిజానికి రాష్ట్ర ఆదాయం పెరగడం లేదు. కేవలం చంద్రబాబు, ఆయన మనుషులకే ఆదాయం వస్తోంది. ఖజానాకు సున్నా.నాన్ టాక్స్ రెవెన్యూ.

2024%-%25లో మిస్‌లీనియస్ జనరల్ సర్వీసెస్ కింద రూ.7,916 కోట్లు ఆదాయం చూపుతున్నారు.

ల్యాండ్ రెవెన్యూ కింద రివైజ్డ్ అంచనా మేరకు రూ.1341 కోట్లు అని చూపుతున్నారు. కానీ, నిజానికి ఈ 10 నెలల్లో వచ్చింది కేవలం రూ.196 కోట్లు మాత్రమే. మరి ఏ రకంగా ఆ ఆదాయం పొందబోతున్నారు?మూల ధన వ్యయం, 2023%-%24లో 10 నెలల్లో మూలధన వ్యయం కింద మేము రూ.20,942 కోట్లు ఖర్చు చేస్తే, అదే చంద్రబాబు హయాంలో 2024%-%25లో తొలి 10 నెలల్లో చేసిన వ్యయం కేవలం రూ.10,854 కోట్లు అంటే మైనస్ 48 శాతం. ఇది వాస్తవం కానీ రివైజ్డ్ అంచనాలో మరో రూ.15 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చూపారు.ఈ బడ్జెట్ అంకెల గారడీ కాదా?చంద్రబాబు వచ్చాక ఆదాయం తగ్గింది. రాష్ట్ర సొంత ఆదాయం ఎస్‌ఓఆర్ పెరగలేదు. అది పెరగకపోగా, చాలా తగ్గింది.మూల ధన వ్యయం కూడా దారుణంగా తగ్గింది. ఇలాంటి పరిస్థితులున్నా, చంద్రబాబు ఏమంటున్నాడు. జీఎస్‌డీపీ 12.94 శాతం నమోదు అవుతుందని చెబుతున్నాడు. ఎలా సాధ్యం?.వాస్తవాలు ఇలా ఉంటే, ఈ ఏడాది బడ్జెట్ రూ.3,22,359 కోట్లు ఎలా సాధ్యం? ఇది అంకెల గారడీ కాదా?. పైగా దీన్ని బాహుబలి బడ్జెట్ అనడం మీకే చెల్లింది. ఎమ్మెల్సీ ఎన్నికలపై ఎమ్మెల్సీ ఎన్నికల్లో రిగ్గింగ్ ఎప్పుడైనా చూశామా? ఇక్కడ చంద్రబాబు చేశాడు.అయినా శ్రీకాకుళంలో టీచర్లు గట్టిగా బుద్ధి చెప్పారు కదా? ఎందుకంటే, అక్కడ రిగ్గింగ్ సాధ్యం కాదు.ప్రతిపక్ష హోదా ప్రస్తావన గతంలో మేము చంద్రబాబుకు ప్రతిపక్ష నేత హోదా ఇచ్చాం. ఇంత మంది సభ్యులు ఉంటేనే, ప్రతిపక్ష హోదా ఇవ్వాలని ఎక్కడా రూలింగ్ లేదు. ఢిల్లీలో 80 స్థానాల్లో బీజేపీ కేవలం మూడు మాత్రమే ఉన్నా, ప్రతిపక్ష హోదా ఇచ్చారు.ఇక్కడ మేం కూడా టీడీపీకి ఇచ్చాం. నాడు 5గురు టీడీపీ ఎమ్మెల్యేలు మా వైపు వచ్చి కూర్చున్నారు. ఇంకా చాలా మంది రెడీ అయ్యారు. అలా వారి బలం తగ్గినా, మేము ఆయనకు ప్రతిపక్షనేత హోదా ఇచ్చాం. ఎంతసేపు అయినా ఆయన్ను మాట్లాడమని కోరాను.

ఆయనకు, నాకు అదే తేడా.అందుకే ఇవ్వడం లేదు ఇవాళ అసెంబ్లీలో ఉన్నది ఎవరు. మీరు కూటమితో అధికారంలో ఉన్నారు. అంటే ఉన్నది రెండే పార్టీలు. వేరే పార్టీ లేనప్పుడు, ప్రతిపక్ష పార్టీగా మాకే గుర్తింపు ఇవ్వాలి కదా? ఆ పార్టీ లీడర్‌ను ఏమంటారు? ప్రతిపక్ష నేత అంటారు కదా?సభలో లీడర్‌కు ఎంత సమయం ఇస్తారో, ఆ తర్వాత అంతే సమయం విపక్షనేతకు ఇవ్వాలి కదా? కానీ, నీవు విపక్షానికి మాట్లాడే అవకాశం ఇవ్వొద్దు అనుకుంటున్నావు కాబట్టి, మాకు ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదు. మాకు సభలో మైకు ఇస్తేనే కదా, మాట్లాడే అవకాశం వస్తుంది.పవన్ కళ్యాణ్ కార్పొరేటర్‌కు ఎక్కువ. ఎమ్మెల్యేకు తక్కువ అని మరో ప్రశ్నకు సమాధానంగా శ్రీ వైయస్ జగన్ వ్యాఖ్యానించారు....

# పొగాకు రైతుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



అక్షర విజేత జీలుగుమిల్లి.

జీలుగుమిల్లి మండలం పొగాకు రైతు కొప్పుల ప్రసాద్ పొగాకు బ్యారన్ ఇటీవల దగ్ధమైంది. విషయం తెలుసుకున్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు రైతును బుధవారం పరామర్శించాడు. ప్రమాదం ఎలా జరిగింది, ఎంత నష్టపోయారు అనే విషయాలు రైతును అడిగి తెలుసుకున్నారు. రైతు పొగాకు కాలిపోవడం వల్ల చాలా నష్టపోయాను మాజీ ఎమ్మెల్యేతో వాపోయాడు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల ప్రెసిడెంట్ చందా ప్రసాద్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ జనార్ధన్ రావు ఆశయాలను కొనసాగిద్దాం




అక్షరవిజేత, శ్రీశైలంప్రాజెక్ట్

శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో ఏఐటీయూసీ హెచ్-64 జనరల్ సెక్రెటరీ బండారు లక్ష్మయ్య ఆధ్వర్యంలో బస్టాండ్ నందు కామ్రేడ్ జనార్ధన్ రావు 22 వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం టీజీ హెచ్ 64 వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ బండారు లక్ష్మయ్య మాట్లాడుతూ..కామ్రేడ్ జనార్ధన్ రావు శ్రీశైలం డ్యాం నిర్మాణలో ఇరిగేషన్ పరిధిలో ఉద్యోగం చేస్తూ ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఉమ్మడి రాష్ట్రంలో ఎంప్లాయిస్,వర్కర్స్ సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేశారన్నారు.ప్రధానంగా ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం పోరాటం చేశారని,ఎందరో జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడని పేర్కొన్నారు.బడుగు బలహీన వర్గాల,నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి కాలనీలు నిర్మాణం చేశారని అన్నారు.శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ ప్రజలు కామ్రేడ్ జనార్ధన్ రావు ఆయన సేవలు మరువరు అని అన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్64 నాయకులు రామయ్య,కుమార్,శంకర్,శ్రీను,అబ్దుల్లా,గౌరీ తదితరులు పాల్గొన్నారు.

# దేవరపల్లి శ్రీ చైతన్య స్కూల్లో విద్యార్థినిలకు పెయింటింగ్ పోటీలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని



అక్షర విజేత, దేవరపల్లి

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా బుధవారం నాడు దేవరపల్లిలో గల చైతన్య స్కూల్లో విద్యార్థిని లకు దేవరపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పెయింటింగ్ విభాగంలో (డ్రాయింగ్ ) పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వి సుబ్రహ్మణ్యం మరియు స్కూల్ యాజమాన్యం దేవరపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ అయినా విజయ శ్రీ పోలీస్ కానిస్టేబుల్ ఆర్ వెంకటరమణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నాయకులతో మేకపాటి తేనేటి విందు



అక్షరవిజేత ఆత్మకూరు

ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నాయకులతో తేనేటి విందులో పాల్గొన్నారు.వైస్సార్సీపీ నాయకులు పొంగూరు సుధాకర్ నూతనంగా టీ షాప్ ఏర్పాటు చేసుకొని మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించడంతో బ్రాహ్మణపల్లి నుంచి కార్యక్రమానికి వెళ్తూ మార్గమధ్యలో ఆగి షాప్ లోకి వెళ్లారు.షాప్ ఏర్పాటు చేసుకున్న సుధాకర్ ను ప్రోత్సహించి నాయకులతో కలసి తేనేటి విందులో పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో కూటమి విజయం తోట సీతారా మలక్ష్మి



అక్షరవిజేత భీమవరం:

ఉభయగోదావరి జిల్లా పట్ట బద్రుల ఎమ్మెల్సీగా పేరాభ త్తుల రాజశేఖరంను గెలి పించిన పట్టభద్రుల ఓటర్లకు భీమవరం నియోజకవర్గ ఎన్డీఏ కుటమి నాయకులకు టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి ధన్యవాదాలు తెలిపారు.భీమవరం నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో నిర్వహించిన ఎమ్మెల్సీ విజయోత్సవ వేడుకలో కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపిన అనంతరం పట్టణంలో విజయోత్సవ ర్యాలీని నిర్వహించి ప్రకాశంచౌక్ సెంటర్లో బాణసంచా కాల్పులు వాయిద్యాలతో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.ఈసందర్భంగా సీతారామలక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గంలోని బిజెపి టిడిపి టిడిపి జనసేన పార్టీల నాయకులతో కేంద్ర మంత్రివర్యులు భూపతిరాజు శ్రీనివాస్ వర్మ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు సమన్వయంతో పట్టబద్రులను ఓటర్లుగా నమోదు చేయించి ఎన్నికల ప్రచారంలోనూ ఎన్నికలరోజున సమర్ధవంతంగా పనిచేసి సమిష్టికృషితో విజయం సాధించగలగామన్నారు.టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూకూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం 77,421 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పట్టభద్రులు నమ్మారన్నారు. మొదటి రౌండ్ నుంచి తెలుగుదేశం అభ్యర్థి ఆధిక్యతతో దూసుకుపోయారని, రాజశేఖరంకు 1,24,702 ఓట్లు లభించాయని, 77,421 ఓట్ల మెజార్టీతో గెలుపొందారని అన్నారు.ఈకార్యక్రమంలో వీరవాసరం ఎంపీపీ వీరవల్లి దుర్గభవాని ఎన్డీఏ కూటమి నాయకులు మెరగాని నారాయణమ్మ కోళ్ల నాగేశ్వరరావు వెంద్ర శ్రీనివాస్ ఇందుకూరి రామలింగరాజు పొత్తూరి బాపిరాజు పుప్పాల వీరవెంకటనరసింహారావు పెద్దేటి తేజ చెరుకూరి కృష్ణంరాజు రాట్నాల సత్యనారాయణ వెంద్ర దివాకర్ వబిలిశెట్టి ప్రసాద్ కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ ఇందుకురి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు రేవు వెంకన్న కౌరు పృథ్విశంకర్ రాయపల్లి వెంకట్ కోళ్ల నాగబాబు గంటా త్రిమూర్తులు కోంద్రు శ్రీనివాస్ బొడ్డు మోహన్ సయ్యద్ నశిమాబేగం మాదాసు కనకదుర్గ ఎండి షబీనా గంధం రాధ ఎన్డీఏ కుటమీ ఇంచార్జీలు గ్రామ వార్డు కమిటీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉగాది ప్రతిభా పురస్కారం దరఖాస్తులకు ఆహ్వానం






అక్షరవిజేత,భీమవరం :

విశ్వావసు నామ సంవత్సర ఉగాది ప్రతిభా పురస్కారలకు దరఖాస్తులకు స్వీకరిస్తున్నామని ఉగాది పురస్కారం కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి తెలిపారు. భీమవరం భీమేశ్వర స్వామి దేవస్థానంలో ఉగాది ప్రతిభా పురస్కారం దరఖాస్తుల ఆహ్వాన బ్రోచర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. 36 ఏళ్లుగా ఉగాది వేడుకలను భీమవరంలో నిర్వహిస్తూ వస్తున్నామని, జిల్లాస్థాయిలో విశిష్ట సేవాతత్పరులకు ఉగాది పురస్కారాలను అందించి సత్కరిస్తామని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ధనిక పేద భేదాలు లేకుండా ఈ పురస్కారాలు అందిస్తామని, ఏ రంగంలోనైనా ఉత్తమ సేవలు అందించే వారికే ఈ పురస్కారాలు అందిస్తామని అన్నారు. మార్చి 18 తేదీ నాటికి బయోడేటను సాధించిన ప్రతిభ వివరాలను నరసయ్య అగ్రహారం -3 రంగసాయి చిరునామా కు పంపాలని కోరారు. మరిన్ని వివరాలకు 94901 49289 లకు సంప్రదించవచ్చునని తెలిపారు. మార్చి 30న ఉగాది రోజున ఎంపికైన వారికి ఉగాది పురస్కారాలను అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి తోట శ్రీనివాస రావు, కమిటీ సభ్యులు అరసవల్లి సుబ్రహ్మణ్యం, భట్టిప్రోలు శ్రీనివాసరావు, సూరిశెట్టి కల్పన, పెండ్యాల సరిత, కే పార్వతి పాల్గొన్నారు.

# సంస్కృతికి చక్కటి చిరునామా మాతృ మూర్తి...



అక్షరవిజేత,భీమవరం :

సంస్కృతికి చక్కటి చిరు నామా మాతృ మూర్తి అని, స్త్రీ కి గౌరవవాచకం ఇల్లాలు అని, ఇల్లలకు వాచకం అమ్మ అని, అటువంటి మహిళ అపర సృష్టి కర్త గా లోకంలో భావించ బడుతుందని డిఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాల గ్రంథాలయ అధికారిణి ఇందు కూరి శిరీష అన్నారు. శ్రీవిజ్ఞాన వేదిక, జిల్లా సర్వోదయ మండలి అధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా శ్రీరాంపురంలోని గాంధీ కస్తూరిబా మహిళ కేంద్రంలో సదస్సు, విద్యా ర్థులకు పోటీలు, మహిళలకు కుట్టు అల్లికలు పోటీలు విశిష్ట మహిళలను సత్కరించారు. మహిళ కేంద్రం నిర్వాహ కురాలు రత్నమాల మాట్లా డుతూ ప్రతి అంశంలోనూ దశలోనూ సమాజంలో మూల స్థంబంలా మహిళ నిలు స్తుందని, ఆధునిక కాలంలో మహిళా అబల కాకుండా సబలగా మారిందన్నారు. దివ్య సందేశ సంస్థ అధ్యక్షులు ఎండి సరోజినీ, అరుణోదయ మనో వికాస కేంద్రం ఉపాధ్యా యులు పేన్మెత్స దేవి, నేదు నూరి రాధ, కే శ్రీలక్ష్మి, వివిం కుమారి లను ఉత్తమ మహి ళలుగా సత్కరించారు. నిర్వా హకులు చెరుకువాడ రంగ సాయి మాట్లాడుతూ మహిళ కేంద్రంలో 16 మందికి కుట్లు అల్లికలపై పోటీలను నిర్వహిం చామని, విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలను నిర్వహించామని, 7వ తేదీన ఎమ్మెల్యే అంజిబాబు ఇంటి వద్ద జరిగే మహిళ దినోత్సవ వేడుకలలో ఇన్నర్ వీల్ క్లబ్ సౌజన్యంతో బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సర్వోదయ మండలి కార్యదర్శి ఇందుకూరి ప్రసాద్ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అందరివాడు..కల్మషం లేని వ్యక్తి రాంబాబు



**అక్షరవిజేత,భీమవరం :**

స్నేహ స్వభావి.. అందరి వాడు .. కల్మషం లేని వ్యక్తి రాంబాబు అని పలువురు వక్తలు అన్నారు. శ్రీ చాగంటి కోటేశ్వరరావు, దర్శకులు కే రాఘవేంద్రరావు ల ప్రియ శిష్యులు, నటులు శోభన్ బాబు వీర అభిమాని, మార్నింగ్ కాఫీ క్లబ్ ఫౌండర్ బొండా రాంబాబు పుట్టినరోజు వేడుకలను వారి మిత్రుల మధ్య ఘనంగా నిర్వహిం చారు. అందరితో సొంత మనిషిలా కలిసి ఆప్యాయంగా పలకరించే మనసున్న మన స్తత్వం ఉన్న వ్యక్తి రాంబాబు, ఆయన మరెన్నో పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలని కోరుకుంటున్నామని మావు ళ్ళమ్మ దేవస్థానం మాజీ అధ్యక్షులు కారుమూరి సత్య నారాయణ మూర్తి, పి.ర్.ఓ. భట్టిప్రోలు శ్రీనివాసరావు, పులవర్తి రామకృష్ణ, కోట్ల నాని, కొత్త శ్రీనివాస్ అన్నారు. రాం బాబు సప్తస్వర, ఫ్రెండ్స్ ఫరే వర్ లకు ఫౌండర్ గా, భీమవ రం బులియన్ మర్చంట్, లయన్స్ క్లబ్,డిఎన్నార్ కళా శాల, డి ఎన్ ఆర్ లా కళా శాల,డి ఎన్ ఆర్ వాకర్స్, కాస్మో పోలిటిన్, చైతన్య భారతి, భీమవరం యూత్ హాస్టల్, రామరాజ భూషణ సాహిత్య పరిషత్, ఆర్యవైశ్య వర్తక సంఘ భవనం, మాన వత, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సంస్థలలో సభ్యులుగా అనేక పదవులు చేశారని అన్నారు. కార్యక్రమం లో వెస్ట్ బెర్రీ డైరెక్టర్ నడింపల్లి మహేష్, కారుమూరి భాస్కరరావు, మానేపల్లి వెంకన్న బాబు, కొప్పర్తి అప్పారావు, కురేశెట్టి నాని సంకా బాబు, గుండు సుమూర్తి, బొడ్డు వాసు, తటవర్తి నారాయణ, తటవర్తి బదరి, బాయ్స్ శ్రీనివాస్, రాంబాబు కి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేసి సత్కరించారు.

## ఇస్కాన్ వారిచే నగర సంకీర్తన



**అక్షరవిజేత,భీమవరం :**

భీమవరం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి ఇస్కాన్ ధర్మ ప్రచార రథంతో నగర సంకీర్తన నిర్వహించారు. హరే రామ .. హరే కృష్ణ అంటూ హరినామాలు ఆలపిస్తూ పట్టణ వీధుల్లో సంకీర్తన నిర్వహించారు. ముందుగా మందిర అధ్యక్షులు కంతేటి వెంకటరాజు ఇస్కాన్ సభ్యులను సత్కరించారు. అనంతరం సంకీర్తనతో హౌసింగ్ బోర్డు కాలనీ నుంచి జెపి రోడ్డులోని వేంకటేశ్వర స్వామి దేవస్థానం వరకు నగర సంకీర్తన నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు, ఇస్కాన్ సభ్యులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ సందర్శించిన మునిసిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు



**అక్షర విజేత చిలకలూరిపేట**

పట్టణంలోని పురుషోత్తమ పట్నం నందు ఉన్న అన్న క్యాంటీన్ ను బుధవారం నాడు మున్సిపల్ కమీషనర్ పి .శ్రీ హరి బాబు సందర్శించి అక్కడే టిఫిన్ చేసి నాణ్యతను పరిశీలించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అతి తక్కువ రుసుము తో నాణ్యమైన పలహారాలను అందుబాటులో ఉంచిందని పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గారి ప్రత్యేక చొరవతో మూడు అన్నా క్యాంటీన్ ల ద్వారా వీలైనంత ఎక్కువ మందికి ఆకలి బాధలు లేకుండా నాణ్యమైన భోజనం అందు బాటులో ఉంచటం జరిగింది, కావున అన్ని వర్గాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు కూడా, ప్రభుత్వము ప్రతిష్టాత్మకం అన్న క్యాంటీన్ లను నిర్వహణను చేపట్టిందని అని తెలిపారు.తదుపరి అన్న క్యాంటీన్ పరిసరాలు శుభ్రంగా ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని అక్కడ సిబ్బంది కి ఆదేశించారు.

## రచన్న గూడెంలో రెండు పొగాకు బ్యారన్లు దగ్ధం.



**అక్షర విజేత జీలుగుమిల్లి**

జీలుగుమిల్లి మండలం లోని రాచన్న గూడెం గ్రామం లో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటు చేసుకొని రెండు పొగాకు బ్యారన్ లు కాలిపోవడం జరిగింది. ఈ ప్రమాదం లో పొగాకు తో పాటు బ్యారన్ లో సామాగ్రి కూడ దగ్ధమైనట్లు బాధితులు ఆవేదన.... సుమారు 5 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుల ఆవేదన....

## కలుగొట్ల గ్రామం లో పబ్లిక్ టాయిలెట్స్. ఎస్సీ కాలనీలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి

**గ్రామంలో పరిశుభ్రత ఉంచాలి అంటున్న నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ సుమల చార్లెస్**



**అక్షర విజేత ఎమ్మిగనూరు**

ఎమ్మిగనూరు నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రెసిడెంట్ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో మరియు డివిజన్ అధ్యక్షులు సుమాల చార్లెష్ మాట్లాడుతూ కర్నూల్ జిల్లా యెమ్మిగనూరు మండలం, కలుగొట్ల గ్రామం లోని %ంఎ% కాలనీ నందు ఉన్న డ్రైనేజీ ని ఇంతవరకు కూడా నిర్మించలేదు. ఆ డ్రైనేజీ ను నిర్మాణం చేపట్టక దాని నుంచి ఆ కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా దోమలు బెడదా ఎక్కువగా ఉంది ఆ దోమల వల్ల మలేరియా, డెంగీ వ్యాధులు వ్యాపిస్తున్నాయి అలాగే వర్షా కాలము న వర్షాలు ఎక్కువైతే ఆ డ్రైనేజీ నీళ్లు ప్రక్కనే ఉన్న గల్లీ ఇళ్లలోకి వెళ్తాయి.కావున డాక్టర్. బి.ఆర్..అంబేద్కర్ విగ్రహం నుండి డ్రైనేజీ ని మెయిన్ రోడ్ గ్రామ చివరి వరకు ఆ డ్రైనేజిని నిర్మాణం చేపట్టాలనిఅలాగే మహిళల కోసం కలగొట్ల గ్రామంలో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని అలాగే ఎంపీపీ స్కూల్ కు వెళ్లే రోడ్డులో పరిశుభ్రం లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు అలాగే పాఠశాలకు వెళ్లే రోడ్డు లోని విసర్జన చేయడం వల్ల విద్యార్థులు అనారోగ్యాలకు గురి అవుతున్నారు కాబట్టి ఆ పాఠ శాలకు వెళ్లే దారిలో మలవిసర్జన చేయకుండా కంట్రోల్ చేయవలెనని ఎంపీడీవో కి మరియు. యు ఆర్ డి. ఎక్స్టెన్షన్ ఆఫీసర్ . పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ కి.ఈరోజున వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు ఏసు రాజు మరియు సుమాల ఏసేపు,కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛ దివస్ కార్యక్రమం

**అక్షర విజేత ఎడ్లపాడు**




స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఎడ్లపాడు మండలం గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం చెత్త తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి హేమలత దేవి, పంచాయతీ కార్యదర్శి శశికళ స్వచ్ఛ మిత్రలు పాల్గొన్నారు.

## క్రీడా దుస్తుల బహుకరణ



**అక్షర విజేత ఎడ్లపాడు**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎడ్లపాడు పాఠశాలకు ఎం ఆంజనేయులు (రిటైర్డ్ హెడ్మాస్టర్ ఎడ్లపాడు) పాఠశాల క్రీడాకారులకు పదివేల రూపాయల విలువచేసే క్రీడా దుస్తులను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం విజయభారతి ఎస్ఎంసి ఛైర్మన్ రిహానా , పల్నాడు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ సెక్రటరీ ఖాదర్ మస్తాన్ , మరియు పల్నాడు జిల్లా అధ్యక్షులు పాల్ సుధాకర్ కె.వి నాగరాజు, షేక్ ఇస్మాయిల్, ఏ ఎం జి రాజు,శ్రీకాంత్, మధు, అమీర్ ఎడ్లపాడు పిడి అషితున్ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ క్రీడలలో పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి కోరడం జరిగింది క్రీడా దుస్తులు బహుకరించిన ఆంజనేయులుకి పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు చిలకలూరిపేట జోనల్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సన్మానించడం జరిగింది.

## చిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమం



**అక్షర విజేత కోటనందూరు.**

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు నాన్ భవిత కేంద్రంలో చిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమం బుధవారం జరిగినది. ఫిజియోథెరపీ డాక్టర్ సోమేశ్వరరావు చిన్నారులకు అవసరమగు పలు రకాల వ్యాయామాలు చిన్నారులచేత చేయించారు. కేంద్రంలో నేర్చుకున్న విద్యను ఇంటి వద్ద చేయటం వలన అంగవైకల్యం తగ్గించవచ్చన్నారు. ఇంటి వద్ద చేయు వ్యాయామాలు, పౌష్టికాహారాలు పై చిన్నారుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో మిగిలి వారు సమగ్ర శిక్ష ద్వారా అమలవుతున్న ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి లు నాగ గోవిందు, నారాయణరావు, ఆయా, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ కేఆర్ వాకర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక...



**అక్షరవిజేత,భీమవరం :**

భీమవరం ఎస్ఆర్ కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల వాకర్స్ నూతన కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. గౌరవాధ్యక్షులుగా భూపతిరాజు సత్యనారాయణ రాజు, అధ్యక్షులు గ్రంధి ప్రసాద్, కార్యదర్శి దంతులూరి శ్రీధర్ రాజు, కోశాధికారి పల్లి కొండ పీటర్, వైస్ ప్రెసిడెంట్ దాట్ల కనక పుల్లంరాజు, జాయింట్ సెక్రటరీ చుక్కా అనిల్, జాలి వాకర్ మందపాటి నరసింహారావు తదితరులు ఎన్నికైయ్యారు. ఎన్నికైన సభ్యులచే పశ్చిమ గోదావరి జిల్లా గవర్నర్ గుంటూరి రామరాజు ప్రమాణ స్వీకారం చేయించారు. వాకర్స్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలని రామరాజు అన్నారు. ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తామని ఎన్నికైన సభ్యులు అన్నారు. అనంతరం సీనియర్ వాకర్స్ ను సత్కరించారు. వాకర్స్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రాజశేఖర్‌ను సత్కరించిన యనమల రామకృష్ణుడు.



**అక్షర విజేత కోటనందూరు.**

కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి శాసనమండలికి ఎన్నికయిన పేరాబత్తుల రాజశేఖర్ తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు శాసనమండలి సభ్యులు యనమల రామకృష్ణుడిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా పేరాబత్తుల రాజశేఖర్ ను యనమల సత్కరించారు.పార్టీకినిస్వార్థ సేవలందించే వారికి తెలుగు దేశం పార్టీ ఎప్పుడూ సముచిత స్థానం కల్పిస్తుందని ఇందుకు పేరాబత్తులే నిదర్శనమనియనమల పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం యువతకు ఇస్తున్న ప్రాధాన్యత, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కల్పనకు చేస్తున్న కృషికి మద్దతు ఇచ్చిన పట్టభద్రులు కూటమి అభ్యర్థులకు అఖండ విజయాన్ని అందించారని యనమల అన్నారు .నాగూర్ మీరా పేరాబత్తుల వెంట ఉన్నారు.

## ప్రేమ వివాహమే శాపం అయ్యేనా?

### తండ్రి కత్తితో దాడి

**అక్షర విజేత,కుప్పం**



చిత్తూరు జిల్లా కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని ఓ తండ్రి కన్న కూతురిపై కత్తితో దాడికి పాల్పడ్డాడు. తన కూతురు కౌసల్య ప్రేమ వివాహం చేసుకుందని కక్ష పెంచుకొని ఈ దారుణానికి ఒడిగట్టాడు. పెద్దల సమక్షంలో కూతురిని, అల్లుడిని రాజికి పిలిచారు. అనంతరం కౌసల్య తండ్రి ఇద్దరిపై కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన ప్రేమజంటని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి పోలీసులు విచారణ చేపట్టారు.